

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్ధిపేట

శనివారం 9 డిసెంబర్ 2023


## అక్రమంగా..

### గుంజుకున్న భూములు తిరిగి ఇవ్వాలి

ప్రజా దర్బార్‌లో కంప్లైంట్.



వివరాలు 4లో

## జిన్నారం కొడకంచిలో డ్రగ్స్ గుట్టు రట్టు..!

నోడోజర్ డ్రగ్స్ 14కేజీలు స్వాధీనం, నిందితులు అరెస్టు



వివరాలు 4లో

## 18 సం. నిండిన యువతి, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



వివరాలు 5లో

## సర్వేజనా.. సుఖినోభవంతు..!



- ఘనంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పూజలు
- అభిషేక అర్చనలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంకటములు తొలగి సర్వ కార్యములు శీఘ్రమే సిద్ధించాలంటు గోమాత తో పాటు ప్రవేశించి అభిషేక అర్చనలు చేపట్టి హవ నాన్ని నిర్వహించి ఇష్టకామ్య సిద్ధ్యర్థ సర్వేజనా సుఖినోభవంతు అనే ఆశీర్వాదాలు మెదక్ నూతన ఎమ్మెల్యే దంపతులు పొందారు శుక్రవారం వేద బ్రాహ్మణుల చే మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు మొదటగా గోమాత తో పాటుగా గృహారంభం చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు శివాని రెడ్డి దంపతులు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు దుర్గామాత ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేక లింగార్చన అయ్యప్ప స్వాములతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు నిర్వహించారు అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక హవనాన్ని నిర్వహించారు మూడు గంటల పాటు ప్రత్యేక పూజలు పాల్గొని ఆశీర్వచనాలు పొందారు మెదక్ నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాలలో విజయం సాధించాలని ఎమ్మెల్యే దంపతులు కోరుకున్నారు అక్కడికి చేరుకున్న కార్యకర్తలు అందరికీ తీర్థప్రసాదర వితరణ గావించారు అనంతరం క్యాంపు కార్యాలయంలో ఫైల్ పై సంతకాలు చేసి ఎమ్మెల్యే రోహిత్ రావు క్యాంపు కార్యాలయ బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వాణి దంపతులు పాల్గొన్నారు అనంతరం బాలల జూనియర్ కళాశాల మైదానంలో భోజన కార్యక్రమాలు నిర్వహించారు.

## మా గ్రామ శివారులో.. పరిశ్రమ వద్దు..

- గుగ్గిల్ల గ్రామస్తులు
- నివేదికను పై అధికారులకు అందజేస్తానని డీఎల్ పీఓ వీరభద్రయ్య

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ శివారులోని ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని, అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలని గుగ్గిల్ల గ్రామస్తులు నిరవధిక దర్నా చేపట్టగా శుక్రవారం హుస్నాబాద్ డీఎల్ పీఓ వీరభద్రయ్య ఎంపీఓ విష్ణు వర్ధన్,పరిశ్రమ యాజమాన్యంతో కలిసి గుగ్గిల్ల గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులతో పరిశ్రమ నిర్మాణం పై అభిప్రాయ సేకరణ చేపట్టారు.గ్రామస్తుల అభిప్రాయాల నివేదికను జిల్లా పరిపాలనాధికారికి అందజేస్తానని డీఎల్ పీఓ వీరభద్రయ్య తెలిపారు.



# వేతన సవరణలు పరిష్కరించడానికి 'పీఆర్సీ'ని వేయాలి

## రవి ప్రకాష్ టీఎన్జీవో'స్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08)ః గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న టి.ఎన్.జి.వో ల వేతన సవరణలను పరిష్కరించడానికి తక్షణమే పీఆర్సీ ని వేయాలని మేడ్చల్ జిల్లా టి.ఎన్.జి.వో సంఘం కొత్త ప్రభుత్వాన్ని కోరింది. నూతన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు జిల్లా టి.ఎన్.జి.వో సంఘం శుక్రవారం కలెక్టరేట్ లో సమావేశమైంది. ఈ సందర్భంగా జిల్లా టి.ఎన్.జి.వో సంఘం అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్ల ద్వారా సమగ్రమైన, అందుబాటులో ఉండే ఆరోగ్య కవరేజీని నిర్ధారించాలని సూచించారు.ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రతి నెల 1వ, తేదీన ఉద్యోగులందరికీ సకాలంలో జీతం పంపిణీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ చేయాలన్నారు.అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల అమలు, పౌరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ఉద్యోగులందరూ చురుగ్గా పాల్గొంటారని ఆయన వెల్లడించారు.పరిపాలనా ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, కార్యకలాపాలను సులభతరం చేయడానికి ప్రస్తుత ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించడం, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రస్తుతమున్న అన్ని ఖాళీలను నోటిఫికేషన్‌ల ద్వారా భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను రవి ప్రకాష్ నొక్కి చెప్పారు. కొత్త ప్రభుత్వం పట్ల తమ సంతోషం , ఆశావాదానికి చిహ్నంగా ఉద్యోగులు స్వీట్లు పంచి, సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వంతో సహకరించి, నిబద్ధతో ఉద్యోగులమంతా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో పాలు బాయి ఈశ్వర్, శామ్యూల్ పాల్,ఎస్. హరి యాదవ్,గిరికాంత్,జెవిడి మారుతి – ఇసి శ్రీచంద్, –ఇసిజేమ్స్ దాస్, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్‌రవికుమార్, సెక్రటరీభాస్కర్, పద్మజ, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

## తెలిపిన బీజేఎంసీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు-2023లో భాగంగా రాజేంద్ర నగర్ నియోజకవర్గం బారాస ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ భారి మెజారిటీతో 4వ సారి (హై ట్రిక్) ఎమ్మెల్యేగా గెలుపొం దిన శుభ సందర్భంగా ఎమ్మెల్యేని క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన బిజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి ముదిరాజ్, రాము యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, యూత్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, గంగాని రవి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో

# రాష్ట్రం మరింత అభివృద్ధి



ఎమ్మెల్యే, స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్నదృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతక్క గిరిజన శాఖ మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనం గా సన్మానించి అభినందనీయమని రేవం త్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ... కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుకు చెందారని అందుకే ప్రజ లు మార్పు కోరి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. 6 గ్యారెంటిలతో రాష్ట్ర అభివృద్ధి లో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్ పడాల బాబు నర్సింలు కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి సితక్కను కలిసిన మాజీ మార్కెట్ డైరెక్టర్ కుడుముల యాదయ్య



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం హైదరాబాద్‌లో పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుడుముల యాదయ్య కలిశారు.

ఈ సందర్భంగా గురువారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సితక్కకు శుభాకాంక్షలు తెలియజే శారు. మంత్రి పదవితో గిరిజన సంక్షేమా నికి, అభివృద్ధి కి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి సన్మానిస్తున్న పిఆర్టియు నాయకులు

చౌడపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః చౌడపూర్ మండలం పరిధిలోని చాకాల్ పల్లి పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న శంకర్‌ను పాఠశాల, ఛాకల్ పల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో వారి కృషి వెలకట్టలేనిదన్నారు.ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తు కోసమే కృషి చేస్తారని, కష్టపడి చదివి ఉన్నత స్థితిలో ఉండాలన్నదే ప్రతి ఉపాధ్యా యుని ఆకాంక్ష అని విద్యార్థులకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్, రాజు, సర్పంచ్ రాములమ్మ శేఖర్,పాటశాల చైర్మన్ చెంద్రయ్య, సుధాకర్, కృష్ణయ్య, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## ఎస్ బి ఆర్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులు

- కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేసి చూపిస్తాం
- బీఎంసీ స్థానిక కార్పొరేటర్‌తో పాటు మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 08); కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసి చూపిస్తామని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్ తో పాటు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ ఎస్ బి ఆర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు.... ప్రజలు ఏ సమస్యలు లేకుండా ప్రశాంత జీవితం కొనసాగించే విధంగా కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో ప్రణాళికలు రూపొందిస్తుందనీ ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, డి. ఈ.జ్యోతి రెడ్డి, ఏ ఈ ఈ వినీల్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ నాయకుల అభినందనలు



సబితాఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08):

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భారీ విజయం సాధించడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.శుక్రవారం మండలంలోని రాచులూరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌శ్రీని వాస్ చారీ, మండల బీఆర్ఎస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గుయ్యని సామయ్య ఆధ్వర్యంలో పుష్పగచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోగ్రామ అధ్యక్షుడు యాదయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న ప్రజావాణి



### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 08)ః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా తాత్కాలికంగా రద్దు చేయబడిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈనెల 11న ( సోమవారం) నుండి యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## నేటి నుండి ఆర్టీసీబస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

★ పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 08)ః నేడు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు పరిగి డిపో మేనేజర్ కరుణశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఆర్డినరీ మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్స్ కు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ఏదైనా గుర్తింపు కార్డును చూపించి ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మూడు రోజుల ఫెలోషిప్ ఇన్ అడ్వాన్స్ డ్ లాప్రోస్కోపిక్ ఆంకాలజీ 2023 సదస్సు ప్రారంభం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫెలోషిప్ ఇన్ అడ్వాన్స్ డ్ లాప్రోస్కోపిక్ ఆంకాలజీ 2023 కాన్ఫరెన్స్ ను బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ సర్జన్స్ తో కలసి సంయుక్తంగా మూడు రోజుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ కాన్ఫరెన్స్ లో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుండి వచ్చిన 100 మందికి పైగా మినిమల్ యాక్సెస్ సర్జన్స్ పాల్గొంటున్నారు. వీరందరూ ఈ మూడు రోజుల పాటూ తాము గడించిన అనుభవాలను, నైపుణ్యాన్ని తమ సహచరులతో పంచుకోవడమే కాకుండా లాప్రోస్కోపిక్ సర్జరీలో అందుబాటులోనికి వచ్చిన అత్యాధునిక పరిజ్ఞానాన్ని కూడా చర్చించనున్నారు. తద్వారా ఒకరి వద్ద నుండి మరొకరు నేర్చుకోవడమే కాకుండా తమ తమ నైపుణ్యాలు మరింత మెరుగుపరచుకోవడానికి ఈ కాన్ఫరెన్స్ వేదికగా మారనుంది. దీంతో పాటూ కాన్ఫరెన్స్ లో పాల్గొనే వారికి ఫాల్స్ అంకాలజీ ఫెలోషిప్ పరీక్షలో పాల్గొనడానికి కూడా ఈ కాన్ఫరెన్స్ లో అవకాశం కలిపిస్తున్నారు. తద్వారా ఆయా అభ్యర్థులు తమ తమ ప్రజ్ఞాపాటవాలను పరీక్షించుకోవడానికి వీలవుతుంది. ఇలా ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల కాన్ఫరెన్స్ ను నేటి ఉదయం హాస్పిటల్ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్వీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సీఈఓ డా. ఆర్ వి ప్రభాకర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ఆర్ వి ప్రభాకర రావు మాట్లాడుతూ నియమిత సమయాలలో రోగులకు సేవలు అందిస్తున్న వైద్యులు మధ్య విజ్ఞాన మార్పిడి ఎంతో అవసరమని అన్నారు. తాము గడించిన అనుభవాలను ఇచ్చి వుచ్చుకోవడం ద్వారా వైద్యులు కొత్త పరిజ్ఞానాలతో పాటూ సరికొత్త టెక్నిక్ లను అవగాహన చేసుకోవడానికి వీలవుతుందని అనారు. తద్వారా తాము చికిత్స అందించే రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించడానికి వీలవుతుందని చెప్పారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ లో సరికొత్త అనుభవాలు నేర్పించే పాఠాలు ఎంతగానో పాల్గొంటున్న వారికి ఉపయోగపడుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మెడికల్ డైరెక్టర్ డా టియస్ రావు మాటలాడుతూ ఎప్పటికప్పుడు అందుబాటులోనికి వస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ చికిత్సలో వస్తున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాల్సిందేనన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో కూడా కేస్ స్టడీ ప్రజంటేషన్ తో పాటూ జరిగే పలు కీలక చర్చలలో అందరూ ఉత్సాహంగా పాల్గొని నిపుణుల వద్ద నుండి నేర్చుకోవాలని సూచించారు. అనంతరం డా. ఈశ్వర మూర్తి మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడానికి వీలు కలిపించిన హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహక కమిటీ సభ్యులను అభినందించారు. కాన్ఫరెన్స్ లో పాల్గొంటున్న వారందరూ విజ్ఞానాన్ని సముపార్జించేలా సద్వినియోగం చేసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముందుగా వేదిక అలంకరించిన పెద్దలు సాంప్రదాయ పద్దతిలో ద్వీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. అనిల్ హెరూర్, బోర్డ్ మెంబర్, డా టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా. కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్ అకడమిక్స్, యాడ్ లైఫ్, డా ఫణికోటేశ్వర రావు, మెడికల్ సూపర్నింటెండెంట్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ డివిజన్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం

హైదరాబాద్, మేజర్న్యూస్: డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్ యుసిసి), సికింద్రాబాద్ డివిజన్ సమావేశం శుక్రవారం సికింద్రాబాద్లోని సంచాలన్ భవన్లో జరిగింది.. ఈ సమావేశానికి సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ అధ్యక్షత వహించారు. డిఆర్యుసి కమిటీలో మొత్తంగా 13 మంది సభ్యులకుగాను 6 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబర్, 2023 వరకు సికింద్రాబాద్ డివిజన్ సాధించిన విజయాలను సికింద్రాబాద్ డివిజన్ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి భరతేష్ కుమార్ జైన్ సభ్యులకు వివరించారు. ప్రయాణికుల సౌకర్యాలకు సంబందించిన పనుల పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి గురించి సభ్యులకు వివరించారు. డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు పనులు పూర్తి చేసేందుకు డివిజన్ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సభ్యులు పంపిన ప్రధాన డిమాండ్లలో రైళ్లకు అదనపు స్టాప్ల ఏర్పాటు, ప్రయాణికుల సౌకర్యాలైన లిఫ్టులు, ఎస్కలేటర్ల ఏర్పాటు, రైళ్ల సమయపాలన, స్టేషన్లు, రైళ్లలో పరిశుభ్రత వంటి అంశాలపై చర్చించారు. సభ్యుల సూచనలు/అభ్యర్థనలను మార్గదర్శకాలు/నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎం. బసవరాజ్, ఇతర బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.



## తాజ్ కృష్ణలో కొలువుదీరిన వెడ్డింగ్ స్పెషల్ సూత్ర ఎగ్జిబిషన్




. సోమాజిగూడ /మేజర్ న్యూస్. అన్ని తరగతుల వెడ్డింగ్ షాపింగ్ సౌకర్యం అందరికీ ఒకే గొడుగు కిందికి తీసుకు వచ్చేందుకు గాను నగరంలో నీ తాజ్ కృాఎష్ణ హోటల్ లో సూత్ర ఎగ్జిబిషన్ ను ఎర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆనందం మరియు వివాహ కోసం ఫ్యాషన్ కలిసి ఎగ్జిబిషన్ అనుభూతి ఉంటుందనీ పేర్కొన్నారు నిర్వాహకులు. 8,9,10 తేదీల్లో మూడు రోజుల పాటు ప్రదర్శన కొనసాగుతుందని,మేకప్ లేదా అలంకరణలు, రోజు ప్రత్యేక చేయడానికి ప్రతిదీ పరిపూర్ణత ఉండాలనీ ప్రతీ కుటుంభం కోరుకుంటుందని అందుకు సూత్ర సరైన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ రోజుల్లో ప్రతి వధువు మరియు వరుడు వారి దుస్తులను ప్రత్యేకత వుట్టిపడెలా ఉండాలనీ కోరుకుంటారని , ఈ ఎగ్జిబషన్ అందుకు సరైన వేదిక అన్నారు. ఉత్తమ భారతీయ శిల్పకళా నైపుణ్యాన్ని, ప్రామాణిక సంప్రదాయాన్ని ప్రదర్శనకు తీసుకురావడమే సూత్రా ఎగ్జిబిషన్ లక్ష్యం. భారతీయ ఆధునిక మరియు సాంప్రదాయ శైలి యొక్క అవసరాలను దృాఎష్టిలో ఉంచుకుని, సూత్రా ఎగ్జిబిషన్ వధూవరులు, వధూవరులు, మరియు పిల్లలు కూడా ఈ ఎగ్జిబిషన్లకు అనుకూలంగా ఉంటుంది.

## ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సంతోషకరం

### - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాతా రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పగా, శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి మ్యానిఫెస్టోలో భాగమైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని అమలులోకి తీసుకువచ్చారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాతా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉచిత ప్రయాణం నిర్ణయంతో రాష్ట్రంలోని మహిళలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## జనవాసాల మధ్య ఉన్న వైన్స్ షాప్ తొలగించాలి

### ఎల్బీనగర్ బిఎస్పి ఇన్చార్జ్ జక్కా యాదగిరి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జైపురి కాలనీలో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్స్ షాప్ను తొలగించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎస్పి ఇన్చార్జ్ జక్కా యాదగిరి డిమాండ్ చేశారు. జనవాసాల మధ్య మధ్యం షాప్ ఉండడం వల్ల స్తానికులకు ఇబ్బందిగా మారిందని, కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి కావడం వల్ల ముఖ్యంగా మహిళలు, యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఈ వైన్స్ను తొలగించాలన్నారు. తక్షణమే ఈ వైన్స్ను జనవాసాల మధ్య నుండి బండ్లగూడ మెయిన్ రోడ్డుకు తలరించాలని ఈ సందర్భంగా జక్కా యాదగిరి సూచించారు. ఈకార్యక్రమంలో గువ్వల సాయి రామక్రిష్ణ ముదిరాజ్, వేముగంటి సంపత్, కట్ల కుమార్, ఆనగల్ల స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామని, సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.



నిరుద్యోగ విద్యార్థులు తల పెట్టిన నిరుద్యోగుల విజయోత్సవ ర్యాలీ అశోక్ నగర్ చౌరస్తా నుండి సిటీ సెంట్రల్ లైబ్రరీ, చిక్క డ్పల్లీ వరకు జరిగినది. విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ ర్యాలీ లో ప్రొఫెసర్ కోదండరామ్ సార్ గారు, విశ్రాంత ఐఏఎస్ అకునురి మురళి గారు మరియు ఇతర విశ్రాంత ఐఏఎస్ అధికారులు పాల్గొని సిటీ సెంట్రల్ లైబ్రరీ లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ గారిని మరియు ఇతర విశ్రాంత ఐఏఎస్ అధికారులను కలిసిన తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అయోధ్య వారిని కలిసి సన్మానించారు. ఈ సమావేశములో గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల సమస్యల గురించి తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమములో హైదరాబాద్ నగర గ్రంధాలయ సంస్థ ఉద్యోగి సుకేష్ కుమార్ గారు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీకాంత్ పాల్గొనడం జరిగినది. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## హైదరాబాద్ ఆఫీస్ సెక్టార్ లో 2023 - 25 నాటికి 35 - 38 మిలియన్ల చదరపు అడుగుల వ్యాపార పార్కుల స్థాపన

హైదరాబాద్, మేజర్న్యూస్:భారత దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ అయిన సీబీఆర్ఈ సౌత్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు తన నివేదికను ప్రకటించింది. ఇప్పటి నుంచి రాబోయే రోజుల వరకు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఫలితాలను వెల్లడించింది. హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ అభివృాఎద్ధి దశలు, ఆఫీస్, రెసిడెన్షియల్ సెక్టార్ల సమాచారాన్ని ఈ నివేదిక తెలియజేస్తుంది. ఈ నివేదిక ప్రకారం.. రాబోయే రెండు మూడు ఏళ్లలో హైదరాబాద్ లో సుమారు 35 – 38 మిలియన్ల అదనపు లే అవుట్లు వేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ప్రాథమిక, సూక్ష్మ మార్కెట్లలో అధిక నాణ్యత కలిగిన వ్యాపార పార్కులు రాబోతున్నాయి. ఔట్ సోర్సింగ్ కేంద్రాలు, బ్యాంక్, ఆఫీసులు, పరిశోధనా, అభివృాఎద్ధి సౌకర్యాలు, ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలు రానున్నాయి. కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్ దృాఎష్ట్యా 2019 నుంచి నగర కారిడార్ లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది.

# నిరుపేదల అక్రమంగా గుంజుకున్న భూములు తిరిగి ఇవ్వాలి

## ప్రజా దర్బార్‌లో కంప్లైంట్.



కంది సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది మండలం ఏర్దనుర్ గ్రామం లోని నిరుపేదల భూములను ఆక్రమించుకొన్న క్రషర్ మైనింగ్ కంపెనీల యాజమానుల పై కటిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల దుర్గ ప్రసాద్ హైదరాబాదులోని ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ శుక్రవారం నాడు కంప్లైంట్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూములు అక్రమంగా గుంజుకున్నారని దీనికి తోడు కంది మండల రెవెన్యూ అధికారులు సైతం క్రషర్ మైనింగ్ యజమానులకే వత్తాసు పలుకుతూ అప్పనంగా కట్టబెట్టారని ఆయన అన్నారు. అక్రమ మైనింగ్ క్రషర్ నిర్వహించచదని పేదల రైతుల భూములు ఇవ్వమని ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిర్వాహకులపై అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపధ్యక్షులు కోతగొల్ల మల్లేష్ యాదవ్ కైతలపురం రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల కంది మండల ప్రధాన కార్యదర్శి పొలిమేర లింగదాస్ కలిచి మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో గౌరవ నీయులు రాష్ట మంత్రి సీతక్క గారిని కలిసి వినతపత్రం ఇవ్వగ తక్షణ మే చర్యలు తీసుకొని నిరుపేద రైతులకు న్యాయం చేస్తాం అని హామీ ఇవడం జరిగింది.

# కొత్త ప్రభుత్వం ఏర్పడినందుకు సంబరాలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : జిల్లా సంఘం అధ్యక్షులు జావిన్‌అలీ ఆధ్వర్యంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా మితాయిలు తినిపిస్తూ సంబరాలు సంగారెడ్డి పట్టణ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం జగదీశ్వర్ పిలుపుమేరకు జిల్లా టీఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ మొహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి బాణాసంచా పెలిచి, మితాయిలు తినిపిస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జావిద్ అలీ నూతన ప్రభుత్వానికి టీఎన్జీవోస్ ' తరపున పూర్తి సహకారం అందించడంతోపాటు జి ఓ 317లో నష్టపోయిన ఉద్యోగులకు తిరిగి వారి సొంత జిల్లాకు అందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం సభ్యులు నిర్మల రాజ్ కుమారి, నేతి శ్రీనివాస్, టీజీవో అధ్యక్షులు వైద్యనాథ్, పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షులు మహేష్,నావాజ్, భాస్కర్,సుదామని, శ్రీకాంత్ గౌడ్, సాయి, యాదవరెడ్డి, విజయకుమార్,జిల్లా ఉద్యోగులు పెద్దసంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం కొడకంచిలో డ్రగ్స్ గుట్టు రట్టు

## నోడోజర్ డ్రగ్స్ 14కేజీలు స్వాధీనం, నిందితులు అరెస్టు



జిన్నారం మేజర్ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం కొడకంచి లో డ్రగ్ మాఫియా గుట్టురట్టయింది. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారంలో యాంటీ నార్కోటిక్ పోలీసులు,సంగారెడ్డి జిల్లా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చేనురు రూపేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిన్నారం లోని కొడకంచి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ భూమి లీజుకు తీసుకొని గత మూడు నెలల నుంచి గుట్టు చప్పుడు కాకుండా వ్యవసాయ క్షేత్రంలో ఒక చిన్న షెడ్డు వేసుకొని డగ్స్ తయారు చేస్తున్న ముఠాను గురువారం రాత్రి అరెస్టు



చేశామని వారివద్ద 14 కేజీలు అల్ప్రాజోలం, రసాయన పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని పట్టుబడ్డ అల్ప్రాజోలం విలువ సుమారు రూ. 3 కోట్లకుపైగా ఉంటుందని చెప్పారు. ముఠాలో ఐదుగురిని అరెస్టు చేశామని, నిందితుల వివరాలు ౦1 మహమ్మద్ యూనర్స్, ౦2 గుండాల శ్రీనివాస్ గౌడ్, ౦3కిష్ణ మగారి,౦4 పసుపులేటి మాణిక్యాలరావు,౦5 కిష్టన్న గారి శివశంకర్ గౌడ్, ౦6 రాహుల్ రెడ్డి, ౦7 సి. శ్రీశైలం యాదవ్ ,(౦6-౦7)అర్ అబ్స్కండింగ్ కౌండింగ్ అక్యూసెడ్ వివరాలు వెల్లడించారు. డ్రగ్స్‌ను ఎక్కడికి తరలిస్తున్నారనే విషయం విచారణలో తేలుతుందని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం లో పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, జిన్నారం సిఐ వేణుకుమార్,ఎస్ఐ విజయ్ రావు ,నార్కోటిక్స్ డి ఎస్ పి శ్రీధర్, సి ఐ రమేష్ రెడ్డి,సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బసవ లింగేశ్వర స్వామి వారి ఆలయా స్లాబ్‌కు కాంక్రీట్ అందజేసిన వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ బసవ లింగేశ్వర స్వామి వారి ఆలయానికి స్లాబ్ కి పూర్తి నిర్మాణానికి అవసరమైన కాంక్రీట్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం కాంక్రీట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పనులకు తనవంతు సాయం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర గౌడ్,బెంబడి భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ బస్వరాజ్,శేఖర్ మరియు దేవాలయ నిర్మాణ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యేను కలిసిన, కౌన్సిలర్ బుచ్చి యాదవ్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : శుక్రవారం నాడు కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని నర్సాపూర్ బిజెపి నాయకులు కౌన్సిలర్స్ బుచ్చేష్ యాదవ్, గోద రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ సర్పంచ్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వం చెక్కును కార్యకర్తకు అందజేసిన : మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ జమ్మికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తాటికొండ సంగారెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి కుటుంబానికి పార్టీ సభ్యత్వం ద్వారా 2,00,000/-లక్షల రూపాయల చెక్కును శుక్రవారం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

## చేసిన రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



మేజర్ న్యూస్ రాయపోల్ : రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో నూతన ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాష్ట్రంలో దళిత బహుజనుల కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఉద్యోగులకు, దళితులకు, ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రైతు రుణమాఫీ పై సంతకం పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురుమ నర్సింలు, బోనగిరి వీరస్వామి, పాపని ఆంజనేయులు, నిరుడి స్వామి, సురేష్, కుమ్మరి నాగరాజు, శాతం రాము, భువనగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రితో సమానంగా ఏడుపాయల అభివృద్ధి

- రోహిత్ గెలుపు మెదక్ ప్రజల గెలుపు.
- మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; అమ్మ ఆశీస్సులతో ప్రచారం ప్రారంభించాం అమ్మ దయతోనే అన్ని రంగాల్లో ముందుకు పోతున్నాం వనదుర్గా మాత ఆశీస్సులతో అక్కడే ప్రారంభమైన మా పోరాటం అవినీతి టిఆర్ఎస్ పై గెలుపు వరకు కొనసాగిందన్నారు రాష్ట్రంలోని యాదాద్రి పుణ్యక్షేత్రంతో సమానంగా ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మెదక్ మాజీ ఎమ్మెల్యే, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తండ్రి మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలుర జూనియర్ కళాశాల మైదానంలో కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం అక్కడే విలేకరుల సమావేశంలో మైనంపల్లి హనుమంతరావు మాట్లాడారు రాష్ట్రంలో యాదాద్రి లో అయ్యవారు కొలువై ఉన్నారు ఏడుపాయలలో అమ్మవారు కొలువై ఉన్నారు యాదాద్రి తో సమానంగా ఏడుపాయలను కచ్చితంగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు మెదక్ ఎమ్మెల్యే గా రోహిత్ ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రోహిత్ గెలుపు మెదక్ ప్రజల విజయమని ఆయన కొనియాడారు నియోజకవర్గ ప్రజలు తమకు ఏ ఆపద వచ్చినా క్యాంపు కార్యాలయంలోకి నేరుగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు అన్నివేళలా తమ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలందరికీ సహకరిస్తారని తెలిపారు ఎంఎస్ఎస్ఓ బి ఆర్ఎస్ అసమ్మతినేతలు కాంగ్రెస్ పార్టీ నేతలు ఉమ్మడిగా చేసిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గంలో గెలుపొందిందని ఆయన పేర్కొన్నారు కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు రోహిత్ ను గెలిపించాలని తిరుమల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నానన్నారు తన వేడుకను ఆలకించిన స్వామి వారు తన కొడుకు రోహిత్ విజయానికి సహకరించారన్నారు త్వరలోనే కుటుంబ సమేతంగా తిరుమల చేరుకొని స్వామివారి దర్శనం చేసుకుని ధన్యవాదాలు తెలుపుకొని వస్తామని పేర్కొన్నారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు జీవన్ రావు ప్రశాంత్ రెడ్డి బొజ్జ పవన్ లింగం గౌడ్ ఉప్పల రాజేష్ తదితరులు ఉన్నారు.

# మెట్రోలో

## సామాన్యుడిలా ప్రయాణం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లె సంజీవరెడ్డి గురువారం సాధారణ వ్యక్తుల మెట్రో రైలు లో ప్రయాణించారు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై తిరిగి ప్రయాణంలో ఆయన ఎల్బి స్టేడియం నుంచి సంజీవరెడ్డి నగర్ వరకు మెట్రోలో వచ్చారు ఆయన వెంట నాయకులు సర్పంచ్ పల్లవి పరశురాం నెహ్రూ ముంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సం. వయస్సు నిండిన యువతి, యువకులు

## నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి.

### : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; భారత దేశం ప్రజాస్వామ్య దేశం , ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానం లో ఓటు హక్కు విలువైనదని,ఓటు తో దేశాన్ని , భవిష్యత్తు ను మార్చుకోవాలని,ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు.నూతనంగా 18 సం:వయస్సు నిండిన యువతి యువకులు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలనీ,భవిష్యత్తు ను మార్చుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోరమ్ 6 ద్వారా నమోదు చేసుకున్న వారి ఓటును బి ఎల్ ఓ లు , బి ఎల్ ఓ సూపర్ వైజర్ లు ద్వారా ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు 01,జనవరి,2024 నాటికీ ,18 సం: రాలు నిండిన యువతి యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 06 ,జనవరి, 2024,న ముసాయిదా జాబితా ప్రకటన ,08, ఫిబ్రవరి, 2024 న, తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా ,అవగాహన కలిగిస్తూ అధికారులు ప్రోత్సహించాలని కోరారు ,ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతులెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల వారీగా ఫామ్ 6, ను త్వరిత గతిన ఆన్లైన్ పక్రియ పూర్తి చేయాలని బి ఎల్ ఓ ల సూపర్వైజర్ ద్వారా సమాచారం తెలుసుకోవాలన్నారు.త్వరలో స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరునమోదు పై విస్తృత అవగాహన కల్గిఉండలన్నరు.

# కమలాపూర్‌లో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం

### దాదాపు లక్ష రూపాయల ఆస్తి నష్టం.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరాపేట మండల పరిధిలోని కమలాపూర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే కమలాపూర్ కు చెందిన జాడ్ సాయిలు ఇంట్లో షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఇంట్లో ఉన్న దాదాపు 50 వేల రూపాయల నగదు.. ఇతర వస్తువులు మొత్తం కలిసి దాదాపు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు పేర్కొన్నారు... విషయం తెలిసిన వెంటనే పేటా అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక యంత్రంతో మంటలను ఆర్పి వేశారు.. అగ్నిమాపక సిబ్బంది శ్రీశైలం రాజేందర్ రమేష్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.. షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైన జాడు సాయిలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# స్ఫూర్తి ప్రదాతలను ఆదర్శంగా తీసుకొని జీవించాలి..!

### టీ.ఎం.డి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి, మడపతి, రవికుమార్.

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; స్ఫూర్తి ప్రదాతలనే ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని టీ.ఎం.డి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇస్నాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగులను హేళన చేసే విధంగా మాట్లాడవద్దని పేర్కొన్నారు.ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన దివ్యాంగులు స్టీఫెన్ హాకింగ్,హెలెన్ కిల్లర్,నిక్ వూజిసిక్ లను దివ్యాంగులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల పరిస్థితులను అర్థం చేసుకొని వారిలో స్ఫూర్తిని నింపే విధంగా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని కోరారు. దివ్యాంగులు మాతో ఏదైనా సాధ్యం అన్న పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. మనసుపెట్టి లక్ష్యం వైపు పయనిస్తే ఎవరికైనా విజయం సాధ్యమేనని అన్నారు.సమాజంలో దివ్యాంగుల పట్ల కొందరు హేళన భావంతో చూడడం దురదృష్టకరం అని అన్నారు.దివ్యాంగులు తమకున్న వైకల్యాన్ని చూసి నిరుత్సాహ పడవద్దనీ ఎవరి సామర్థ్యాన్ని బట్టి వారు ఆలోచించుకొని ముందుకు సాగుతూ జీవించాలని అన్నారు. దివ్యాంగులను ఎవరు వైకల్యం పేరుతో పిలిచి కించపరచవద్దని కోరారు.అనంతరం దివ్యాంగుల పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు దివ్యాంగులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ యువ చైతన్య గ్రామ అధ్యక్షుడు కంచిగారి మహేష్,కార్యదర్శి కంజర్ల జ్యోతి,మరియు ఉపాధ్యాయులు సుందర్ రావు,భాస్కర్,జయశ్రీ దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రంగనాథస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృపాప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి సాయి,శ్రీనివాస్, మధు, కృాష్ణ, నగేష్, సుమన్,అన్నదాతలు నర్సింగ్ రావు, పోచయ్య, సీనియర్ నాయకులు, ప్రకాష్,మన్నే రమేష్, రంగస్వామి,చిన్న, గోవర్ధన్ ,గోపనపల్లి గ్రామం వాసులు, స్థానిక భక్తులు, మహిళలు, పిల్లలు , కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీలంక నేవీ ఫ్లోటింగ్ డాక్ నిర్మాణంలో భారతదేశం సహాయం



హైదరాబాద్, మేజర్న్యూస్:: శ్రీలంక నావికాదళం కోసం భారతదేశం సహాయంతో నిర్మిస్తున్న 4000 టన్నుల కెపాసిటీ గల ఫ్లోటింగ్ డాక్కు అధికారికంగా బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. డెంపో షిప్ బిల్డింగ్ అండ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్లో ఈ వేడుక జరిగింది. గోవా, శ్రీలంకలోని భారత హైకమిషనర్ గోపాల్ బాగ్లేతో పాటు శ్రీలంక నేవీ సీనియర్ అధికారులు, ఫ్లోటింగ్ డాక్ జాయింట్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా వర్చువల్ మాధ్యమం ద్వారా కార్యక్రమంలో చేరారు. కొలంబోలోని భారత హైకమిషన్ ట్వీట్ చేస్తూ శ్రీలంక నేవీ కోసం గోవా షిప్యార్డ్ నిర్మించిన 4000 టన్నుల ఫ్లోటింగ్ డాక్ యొక్క కీల్ లేయింగ్ వేడుక నిన్న డెంపో షిప్యార్డ్ గోవాలో జరిగింది. శ్రీలంక నావికాదళానికి చెందిన హైకమిషనర్, ప్రియంత పెరెరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకమిషనర్ బాగ్లే మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ భారతదేశం, శ్రీలంక మధ్య సహకారం, సామరస్యం, స్నేహం యొక్క శాశ్వతమైన బంధానికి ప్రతీక అని హైకమ్యూనిస్ట్ చెప్పారు. 'సాగర్' సిద్ధాంతం, 'నైబర్హుడ్ ఫస్ట్' విధానం యొక్క భారతదేశ విజన్ను సాకారం చేసే దిశగా శ్రీలంక డిఫెన్స్ ఫోర్సెస్ యొక్క సామర్థ్య నిర్మాణానికి, నిరంతర అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నామని అన్నారు.

# ప్రగతి భవన్ను ప్రజా భవన్గా మార్చినందుకు సి.ఎం. రేవంత్రెడ్డికి కృతజ్ఞతలు-త్రిమూర్తి పిళ్లయ్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బేగంపేట్లోని ప్రగతి భవన్ను నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి ప్రజా భవన్గా మార్చి,ఈ భవన్లో ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించుకునే ప్రత్యేక అవకాశాన్ని కల్పించిన ఘనత కేవలం సి.ఎం. రేవంత్రెడ్డికే దక్కిందని,సి.ఎం. రేవంత్రెడ్డి తాము పాలకులంకాదని, ప్రజల సేవకులమని చెప్పి,రాష్ట్ర ప్రజల ఆదరణను చూరగొన్న గొప్ప ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డిఅని ప్రముఖ సంఘ సేవకుడు,జంతు ప్రేమికుడు త్రిమూర్తి పిళ్లెయ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుక ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్రిమూర్తి పిళ్లెయ్ మాట్లాడుతూ గతంలో సమైక్యాంధ్రప్రదేశ్ పాలనలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్రెడ్డి హాయంలో ప్రగతి భవన్లోనికి నేరుగా సి.ఎం.నుకల్సి సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఏడాది తర్వాత ప్రగతి భవన్ను మాజీ సి.ఎం. కె.సి.ఆర్. తన సొంత కంచుకోటగా మార్చుకుని,ప్రజలకు ఏలాంటి ప్రవేశంలేకుండ పోలీసుల దిగ్భంధంలో ఉంచుకుని నియంత పాలనను కొనసాగించడంవల్లనే, ఈసారి జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్.



పార్టీని ఓడించి, కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి,పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు. నూతన సి.ఎం. రేవంత్రెడ్డి రాష్ట్ర సచివాలయంలోకూడ విలేకరులకు బయట కాకుండ లోపలికి ప్రత్యేకంగా మీడియా పాయింట్ను ఏర్పాటు చేసి విలేకరులకు ఎంతో స్వేచ్ఛను కల్పించిందని, ఇదంతా సి.ఎం. రేవంత్రెడ్డి తీసుకుంటున్న సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుని,రాష్ట్ర ప్రజల్లో చెరగనిముద్రను సంపాదించుకుంటున్నారని,బి.ఆర్.ఎస్. పాలనలో అవినీతి,లంచగొండితనంపై సి.ఎం. రేవంత్రెడ్డి కొరఢా ఝుళిపించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

# విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంనుంచి మూడోసారి ఏమ్మెల్యేగా పోటీ చేసిన స్థానిక ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ ప్రత్యేకంగా తనకు ఓటువేసి భారీ మెజారిటీతో మూడోసారికూడ ఏమ్మెల్యేగా తనను గెలిపించిన స్థానిక ప్రజలకు తగిన అభినందనలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఓపెన్ టాప్ జీప్లో నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పర్యటించి,ఓటర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,మజ్లీస్పార్టీ నేతలు,స్థానిక బస్తీ పెద్దలు,కాలనీవాసులు తదితరులు,స్థానిక కార్పొరేటర్లు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్కు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# శ్రీరాంనగర్లో ఫిట్నెస్ జిమ్ ప్రారంభం



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. శరీర దారుఢ్యంతో పాటు ఆరోగ్యం, మానసిన ఉల్లాసానికి వ్యాయాయం ఎంతో దోహత పడుతుందని జిమ్ నిర్వాహకులు మహ్మద్ మోహినుద్దీన్, రఫి తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్లో మోహినుద్దీన్, రఫి శుక్రవారం ' రా ఫిట్ నెస్ ' పేరుతో నూతనంగా జిమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు, పురుషులకు ఫిట్నెస్ ట్రైనింగ్ అలాగే ఆరోగ్య బద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మహిళలకు ప్రత్యేక సమయం కేటాయించడంతో పాటు మహిళా ట్రైనరును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాకు వ్యాపారం ముఖ్యం కాదు అందరూ ఫిట్నెస్తో ఉండాలన్న తలంపుతో అతితక్కువ ఫీజ్ సౌకర్యం కల్పిస్తు ఈ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఎమ్మెల్యే మల్రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీం పట్నం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తారమతిపేట గ్రామంలోని కాంగ్రెస్ మహిళా నాయకురాలు మబ్బు మైసమ్మ ఆధ్వర్యంలో సురేఖ, విజయతో పాటు పలువురు మహిళా కార్యకర్తలు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసి బొకే అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇద్దరు ప్రాపర్టీ నిందితులను అరెస్టు చేసిన సిసిఎస్ స్పెషల్ జోనల్ టీమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కళ్ళల్లో కారంచల్లి వారివద్దనుంచి డబ్బులను లాక్కొని తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను డి.డి. సి.సి.ఎస్. స్పెషల్ జోనల్ టీమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సిటీ డి.డి. సి.సి.ఎస్. డిప్యూటీ కమీషనర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఫలక్నుమాలోని బిబికా ఛస్మాలోని వట్టెపల్లికి చెందిన మహ్మద్ అబ్దుల్ మజ్హార్ (23),హుస్సేనీఆలంలోని జలాల్ కంచాకు చెందిన రఫైయ్ (16)లుకల్సి దుర అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బులను సంపాదించేందుకు ఇద్దరుకల్సి ఓ పథకాన్ని రచించారు. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో వీరిద్దరుకల్సి ద్విచక్రవాహనంమీద వెళ్ళుతూ, వాహనానికి ఏదురుగా వస్తున్న వారి కళ్ళల్లో కారం వేసి,వారివద్దనుంచి డబ్బులు లాక్కొని తప్పించుకుని తిరుగుతున్నారు.వీరు గతంలో పలువురుకల్సి పలు దొంగతనాలకు పాల్పడిన కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. విశ్వాసనీయమైన సమాచారంమేరకు తమ పోలీసులు నిఘావేసి,ఇద్దరు నిందితులను పట్టుకుని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడి కేసు ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో జోనల్ క్రైమ్ టీమ్ ఇన్స్పెక్టర్ డి. బిక్షపతి,హెచ్.సి.శ్రీశైలం, పి.సి. షాబాజ్,విక్రమ్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ -సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08) : బొంగుళూరులోని కళ్ళెం జంగారెడ్డి గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్ణయం మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్‌లు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడికి అస్వస్తత- పరామర్శించిన ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, సుద్ధపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ శీతాకాల వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు అహర్నిషలు కృషిచేసి అస్వస్తతకు గురయ్యారు. ఈమేరకు 5రోజులపాటు హైద్రాబాద్ పయనీర్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి పొందుతున్న వై.వి. గౌడ్‌ను శుక్రవారం మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి నూతన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించినట్లు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వై.వి గౌడ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని అండగా తామున్నామని వై.వి గౌడ్ సతీమణి సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం స్వరూప గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు యాచారం రాజేశ్ గౌడ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా ఇచ్చినట్లు ఆయన వివరించారు.ఎమ్మెల్యే కసిరెడ్డి వెంట కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని సత్యం గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే రంగారెడ్డికి ఘనంగా శాలువతో సన్మానం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్**

యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08) ఇబ్ర హీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఇబ్ర హీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసు పల్లి వీరేష్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా శాల్వాతో సన్మానించారు. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతమైన మాట్లాడుతూ ఇంద్రమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు మహిళలకు సమన్యాయం జరిగేటట్లు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడువు వెంకటేష్. నరాల వెంకటేష్. కొంగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భరత్ నియామకం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 8 : ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన భరత్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఢిల్లీ లో ఈనెల 7వ తేదీ నుండి 10 వరకు జరుగుతున్న ఏబీవీపీ 69 జాతీయ మహాసభ లో భాగంగా 42వ తెలంగాణ రాష్ట్ర మహసభల సందర్భాన్ని పురస్కరించుకొని తనపై నమ్మకంతో 2వ సారి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమించడం జరిగిందని భరత్ తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నా వంతు మరింత బాధ్యతతో పోరాడుతానని ఏబీపీ రాష్ట్ర శాఖకు.. సహకరించిన విభాగ్ ఏబీవీపీ నాయకులకు భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

# బైకులను దొంగ రిమాండ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) : మద్యానికి బానిసై బైకులను దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... నందిగామ మండలం చేగూర్ గ్రామానికి చెందిన గూడూరు రాజు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై డ్రైవింగ్‌లో వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు, త్రాగడానికి సరిపోకపోవడంతో ఎలాగైన డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు.అప్పటి నుండి చేవెళ్ల చుట్టూ ప్రక్కల గ్రామాల్లో రోడ్లపై పార్క్ చేసిన బైకుల ప్లగ్ వైర్ కట్ చేసి బైక్‌ను స్టార్ట్ చేసి అక్కడి నుండి తీసుకెళ్లి తన తండ్రి పని చేసే దేవునిఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో తన స్వగ్రామమైన చేగూర్ గ్రామంలో ఎవరికి అనుమానం రాకుండా దాచిపెట్టాడు. ఎవరికి అనుమానం రాకుండా అమ్ముకోవాలని శుక్రవారం ఉదయం దొంగిలించి బైకులలో ఒక బైక్‌పై వెళ్తుండగా రాజేంద్రనగర్ పోలీస్‌సహకారం చేవెళ్ల పోలీసులు రాజు అనే వ్యక్తిని పట్టుకుని విచారించగా అతని వద్ద మొత్తంగా 9 వేరు వేరు బైకులను స్వాదీన పర్చుకుని రిమాండ్‌కు తరలించారు. చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో రాజుపై కేసులు నమోదు అయ్యాయి. వాహనదారులు తమ వాహనాలను సురక్షిత ప్రాంతంలో పార్క్ చేసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- శాల్వోతో ఘనంగా సన్మానం
- ఆనందోత్సవంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 08)ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు కలిసి తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్. ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్. ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. ఆనంద ఉత్సవంలో స్వీట్లు పంపిణీ చేశారు. రంగన్న గెలువు పేద ప్రజల కోసం నిలువెట్టు అద్దమన్నారు. ప్రతి ఒక్కరికి గూడు నీడ ఉద్యోగాలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్. ముత్యాల వెంకటరెడ్డి. ఇటికల లక్ష్మారెడ్డి. మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్. రాజిరెడ్డి. మంతన్ గౌరెల్లి యువ నాయకులు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 08); నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ స్పీకర్ గా నియమితులైన వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో నియంతృత్వ ధోరణి కాకుండా ఫ్రెండ్లీ గవర్నమెంట్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండబోతుందని అన్నారు. నియంత లకు నియంతృత్వాని కి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణుల హర్షం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 08): తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దిలీప్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, గణేష్, అంజయ్య, చంద్రారెడ్డి,యాదయ్య పాల్గొన్నారు.

# 15న మాడ్గుల మండల జనరల్‌బాడీ సమావేశం

**– మాడ్గుల ఎంపిడిఓ రాఘవులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 15న నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాఘవులు తెలిపారు. ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన ఉదయం 10-30గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వశాఖల ప్రగతి నివేదికలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశానికి జిల్లాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసి సభ్యులు, మండల కో-ఆప్షన్ సభ్యులతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, సింగిల్‌విండో చైర్మన్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్‌లు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు. అదే విధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో నిర్ణీత సమయానికి సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఎంపిడిఓ రాఘవులు పేర్కొన్నారు.

# ప్రభుత్వానికి పూర్తి సహకారం



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; టీ.ఎన్జీ.వో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం జగదీశ్వర్ పిలుపుమేరకు, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి టీఎన్జీవో సంఘం శుక్రవారం నాడు కాలెక్టరేట్ లో జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు మరియు జేఏసీ ఛైర్మెన్ ఎం.డీ జావీద్ అలీ ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపిస్తూ బాణసంచ కాల్చి సంబురాలు చేసుకున్నారుఈసందర్భంగా జావీద్ అలీ మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి టీఎన్జీవో తరఫున పూర్తి సహకారం అందించి ప్రభుత్వ పథకాలను ప్రజలలో తీసుకెల్లి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని తెలియజేశారుమరియు జీవో 317 లో నష్టపోయిన ఉద్యోగులకు తిరిగి వారి సొంత జిల్లాలకు తీసుకొచ్చి న్యాయం చేయాలనీ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేసారుఇట్టి కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం సభ్యులు నిర్మల రాజ్ కుమారి, నేతి శ్రీనివాస్ , టీజీవో అధ్యక్షులు శ్రీ.వైద్యనాథ్, పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, తాలూకా బాధ్యులు నావాజ్, భాస్కర్,సుదామని, శ్రీకాంత్ గౌడ్, సాయి, యాదవరెడ్డి, వరకాల విజయకుమార్,జిల్లా ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




## TOOPRAN MUNICIPALITY

Rc.No.:88/MCT/2023 Dt. 06.12.2023

**INVITATION FOR EXPRESSION OF INTEREST FROM PLANNING / ENGINEERING DESIGN CONSULTANTS**

Toopran Municipality intends to procurement of Consultancy services for preparing Physical & Social infrastructure project proposals and obtaining of necessary technical and financial approvals, monitoring, review. The interested consultants may contact commissioner, Toopran Municipality during office hours for details.

**Eligibility**

- Empaneled with Ministry of Urban Development, GOI for preparation of DPRs;
- Should have completed DPRs for Urban Infrastructure Project with project cost minimum of Rs. 500 Cr got approved by Government of India during last 5 years
- Should have projects approved by GoI funded Projects
- Annual turnover of Rs. 10 Crores in any last three years.
- The Firm should have experience as IRMA

The organizations fulfilling/agreeing above conditions only need to apply and selected firm should support client agency in obtaining approval from Competent Authority as State/Central Government.

Cost of RFP Document – Rs. 10,000/- by means of Demand Draft drawn in favour of Commissioner, Toopran Municipality, payable at Toopran.

Last date for submission of expression of interest is up to 3 P.M on 12.12.2023.

Commissioner
TOOPRAN MUNICIPALITY


# గీతంను సందర్శించిన కేవీ విద్యార్థులు





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గచ్చిబౌలిలోని కేంద్రీయ విద్యాలయ 11, 12వ తరగతి విద్యార్థులు, వారి ఉపాధ్యాయులు శుక్రవారం హెదరాబాద్లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని సందర్శించారు. ఉదారవాద విద్య (లిబరల్ ఎడ్యుకేషన్), కార్యాచరణ ఆధారిత అభ్యాసం (యాక్టివిటీ-బేస్డ్ లెర్నింగ్), అనుభవ అభ్యాసం (హాండ్స్-ఆన్ ఎక్స్పరియన్స్)పై విద్యార్థులకు సమగ్ర అవగాహనను అందించడం లక్ష్యంగా ఈ సందర్శనను ఏర్పాటు చేశారు.గీతమ్ లోని హ్యూమానిటీస్, మేనేజ్మెంట్, ఫార్మసీ విభాగాల అధ్యాపకులు కేవీ విద్యార్థులకు వర్క్షాప్లు, చర్చాగోష్ఠులను నిర్వహించారు. ఆ విద్యార్థులకు గీతం సమగ్ర విధానాన్ని పరిచయం చేయడంతో పాటు అనేరకాల సహ-పాఠ్యాంశాలు, పాఠ్యేతర కార్యకలాపాలను పరిచయం చేశారు. అలాగే పరిశ్రమలోని ఉన్నత స్థాయి అధికారులతో తరచుగా ముఖాముఖి నిర్వహించి విద్యార్థుల సంపూర్ణ పరిణతికి బాటలు వేస్తున్న తీరును గీతం అధ్యాపకులు వివరించారు.విద్యా సంస్థ సామాజిక బాధ్యత (ఐఎస్ఆర్)లో భాగంగా, ఇంటర్మీడియెట్ లేదా '2 విద్యార్థులు, వారి అధ్యాపకుల కోసం వర్క్షాప్లు, అధ్యాపక వికాస కార్యక్రమాలు, చర్చాగోష్ఠులను గీతం నిర్వహిస్తోంది. వివిధ అంశాలపై వారి నెపుణ్యాలు, పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం, వారి వ్యక్తిగత జీవితంలో వాటిని అమలు చేయడంపై ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.గీతం, హెదరాబాద్ ప్రాంగణాన్ని సందర్శించడం కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు సుసంపన్నమైన అనుభవం ఇవ్వడమే గాక, గీతం అధ్యాపకులతో నేరుగా సంభాషించే అవకాశాన్ని కల్గించింది. విశ్వవిద్యాలయ బోధన విధానంపై వారు ఓ అవగాహనను ఏర్పరచుకున్నారు.

# పేదలకు అండగా వైస్ ఛైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:పేదలకు అండగా నిలుస్తున్న బొల్లారం పురపాలక సంఘం వైస్ ఛైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆయన తన కార్యాలయంలో బొల్లారం కు చెందిన అంధవికలాంగుడు లక్ష్మణ్ రావు గత రెండు సంవత్సరాల క్రితం ఓ ప్రమాదం లో గాయపడడంతో చూపును కోల్పోయారు. తనకు పింఛను పథకం ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడంతో ఆయన వెంటనే ఆయన పిఏ ద్వారా ఎల్ వి ప్రసాద్ ఆస్పత్రికి పంపించారు. అంతేకాకుండా ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. పింఛను ఇప్పించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.దీంతో బాధితుడు లక్ష్మణ్ రావు అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# మండలాన్ని కరీంనగర్‌లో తిరిగి కలుపాలని..
# ప్రజాదర్బార్ లో దరఖాస్తు సమర్పించిన మల్లికార్జున్

బెజ్జంకి,సూర్యన్యూస్: జిల్లాల పునర్విభజనలో బెజ్జంకి మండలాన్ని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నాటి ప్రజాప్రతినిధులు సిద్దిపేట జిల్లాలో కలిపారని. యథావిధిగా తిరిగి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలుపాలని ప్రజాదర్బార్ యందు దరఖాస్తు సమర్పించినట్టు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ తెలిపారు.శుక్రవారం జ్యోతిరావు పూలే ప్రజా భవనం యందు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని మల్లికార్జున్ దరఖాస్తు సమర్పించారు.మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపాలనే అంశంతో పాటు బెజ్జంకి శివారులోని సర్వే నంబర్ 961,962 భూమి సమస్యను పరిష్కరించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి దారులకు అందజేయాలని.టీజేవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ర్యాకం రాజు,ఉప్పులేటీ శ్రీనివాస్,గాదం మల్లికార్జున్ దరఖాస్తు అందజేతలో పాల్గొన్నారు.

